



సమావేశంలో ప్రసంగిస్తున్న వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్, శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేస్తున్న ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ చైర్మన్ దాసరి రామకృష్ణ, ప్రిన్సిపాల్ శివాజీబాబు

# నూతన ఆవిష్కరణలకు ఊతం

- విక్రమ్ సారాభాయి స్పేస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీధర్
- ముగిసిన ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ రెండు రోజుల కార్యశాల

**ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్** : నూతన ఆవిష్కరణ, డిజైన్, నిర్మాణాల్లో వచ్చే లోపాలను వరించడానికి ఫీస్ట్ సాఫ్ట్‌వేర్ ఉపకరిస్తుందని తిరు వనంతపురం విక్రమ్ సారాభాయి స్పేస్ రీసెర్చ్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శ్రీధర్ పేర్కొ న్నారు. నగరంలోని పీవీపీ సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(ఐఎస్ఎస్ఈ) అమరావతి చాప్టర్, పీవీపీఎస్ఐటీల సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులుగా ఫైనైట్ ఎలిమెంట్ అనాలసిస్ (పరిమిత మూలకణ విశ్లేషణ) ఆఫ్ స్ట్రక్చర్స్ (ఎఫ్ఈఏఎస్‌టీ, ఫీస్ట్) సాఫ్ట్‌వేర్‌పై నిర్వహిస్తున్న కార్యశాల శుక్ర వారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఆబ్జెక్ట్ ఓరి యెంటెడ్ సూత్రాల ఆధారంగా సీ ప్లస్, ప్లస్ ప్రోగ్రా మింగ్‌లో పొందుపర్చినట్లు వివరించారు. పాత సాఫ్ట్‌వేర్‌లో లాభాలను కొనసాగిస్తూనే అత్యాధునిక ఆవిష్కరణగా ఫీస్ట్ సాఫ్ట్‌వేర్‌ను అభివర్ధించారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ సిస్టమ్స్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అమరావతి చాప్టర్ అధ్యక్షుడు, ఎఫ్ట్రా నిక్స్ అధినేత దాసరి రామకృష్ణ మాట్లాడుతూ పరిశ్ర మలకు కొత్తసాఫ్ట్‌వేర్ వరంగా మారనుందని చెప్పా రు. షార్, వీఎస్ఎస్‌సీ శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్, డాక్టర్ సుందరరాజన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ సెల్వం సాఫ్ట్‌వేర్ ఉపయోగించే విధానాలను వివరించారు. విశ్లేషాత్మక పరిశోధనలకు ఇస్రో ఊతమిస్తోందన్నా రు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శివాజీబాబు షార్, వీఎస్ ఎస్‌సీలకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలను సత్కరిం చారు. శాస్త్రవేత్తలు డాక్టర్ కె.జయకుమార్, టీ.జె.రా జ్‌తిలక్, ఐఎస్ఎస్ఈ అమరావతి చాప్టర్ కార్యదర్శి సిహెచ్.పద్మనాభరాజు, ఏపీఎస్ఎస్‌డీ చైర్మన్ డాక్టర్ జి.సుబ్బారావు, వీఎస్ఎస్‌సీ డిప్యూటీ డైరెక్టర్ సెల్వ రాజ్, ఇతర కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.